# 400 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం-మాతో రండి చూపిస్తాం







- 400కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం...మాతో రండి చూపిస్తాం
- ఇన్‌చార్జి బుర్రాకు కూటమి నేతల సవాల్
- కందుకూరు పట్టణంలో జరుగుతున్న పనులు మీ కళ్ళకు కనిపించడం లేదా?
- గ్రామాల్లో ఏ పనులు జరుగుతున్నాయో మీ నేతలను అడిగి తెలుసుకో
- దండిగా దోచుకున్నావు కాబట్టే..కనిగిరి నుంచి తరిమేశారు
- కందుకూరులో నీ పప్పులు ఉడకవ్
- ఎమ్మెల్యే నాగేశ్వరరావుపై అతిగా మాట్లాడొద్దు
- కందుకూరులో కూటమి పార్టీల విజయోత్సవ ర్యాలీ
- భారీగా తరలివచ్చిన టీడీపీ,బీజేపి జనసేన పార్టీల శ్రేణులు
- రెండేళ్ల విజయాలను వివరించిన నేతలు
- నీ కథలను...బుర్రా కథలుగా ఇప్పటికీ చెప్పుకుంటున్నారు

**కందుకూరు శిఖర జనసాక్షి:**కందుకూరు నియోజకవర్గ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 400కోట్ల రూపాయలతో జరుగుతున్న భారీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు కళ్ళారా ఒకపక్క చూస్తుంటే...వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్,ఆ పార్టీ నేతలు కడుపుమంటతో రగిలిపోతున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు ఘాటుగా విమర్శించారు.కళ్ళుండి చూడలేని వారంతా, తమతో వస్తే ఒక్కొక్క పనిని దగ్గరండి చూపిస్తామని, అందుకు బుర్రా సిద్ధమేనా అని సవాల్ విసిరారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా..తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీల ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో శుక్రవారం భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.తొలుత నేతలంతా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అక్కడి నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలతో సహ ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి సంఘీభావం తెలిపారు.చివరగా అంబేద్కర్ విగ్రహం వద్ద నేతలు మీడియాతో మాట్లాడుతూ కనిగిరిలో అందినకాడికి దోచుకుని ప్రజలను ముంచాడు కాబట్టే... బుర్రాను కందుకూరుకు పంపించారని విమర్శించారు.కనిగిరి పల్లెల్లో బుర్రా కథలను బుర్రకథలుగా ఇప్పటికీ చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.పచ్చకామెర్ల రోగిలాగా, మధుసూదన్ యాదవ్ కళ్ళకు అంతా అవినీతిగా కనిపిస్తోందని విమర్శించారు.మాది డబ్బా ప్రచారం కాదని, అభివృద్ధి చేశాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళగలుగుతున్నామని అన్నారు.కందుకూరు పట్టణం, గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మీ పక్కనే ఉండే నేతలను అడగి తెలుసుకోవాలని హితవు పలికారు.డివైడర్,నాలుగు లైట్లు వేసి అభివృద్ధిగా చెప్పుకుంటున్నారని బుర్రా చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు విరుచుకుపడ్డారు.రోడ్ల వెడల్పు, సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు,చెరువులు,కుంటల అభివృద్ధి,వేలమందికి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు,గోకులం షెడ్లు, గర్భకండ్రిక భూముల సమస్యకు పరిష్కారం,సముద్ర తీరంలో జెట్టి నిర్మాణం, బిపిసిఎల్,ఇండోసోల్ కంపెనీలు,రాళ్లపాడు ప్రాజెక్టు అభివృద్ధి,కందుకూరు చుట్టు పక్కల పది కిలోమీటర్ల దూరం వరకు రామతీర్థం తాగునీటి సరఫరా,మురికినీటిని వాడుకనీటిగా మార్చే ప్లాంట్,గ్రామాలకు లింకురోడ్లు, నూతన తారురోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం...ఈ పనులన్నీ అభివృద్ధిలో భాగంకాదా అని ప్రశ్నించారు.గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇవన్నీ ఎందుకు చేయలేకపోయారో చెప్పాలన్నారు.ఒక్కఛాన్స్ అని ప్రజలను నమ్మించి,వారిని నానాహింసలు పెట్టి, ఇప్పుడు జనం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.మరోసారి తమ ఎమ్మెల్యే గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని బుర్రాను ఘాటుగా హెచ్చరించారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు 90శాతం అమలు జరుగుతున్నాయని నేతలు పేర్కొన్నారు.జగన్ హయాంలో వెళ్లగొట్టిన,పారిపోయిన పరిశ్రమలే కాకుండా ఇంకా అనేక కంపెనీలను చంద్రబాబు మళ్ళీ రాష్ట్రానికి తీసుకు వచ్చారని అన్నారు.అమరావతిని అత్యద్భుతంగా తీర్చిదిద్దటం,పోలవరం ప్రాజెక్టు పనులను పరుగులు తీయించడం,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను రాష్ట్రానికి తీసుకురావడం..సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం,అన్న క్యాంటీన్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ల మొత్తాన్ని పెంచి ఇవ్వడం, ప్రతిఇంట్లో చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం.... ఇలాంటివన్నీ అనుభవజ్ఞుడైన చంద్రబాబు వల్లే సాధ్యపడుతున్నాయని అన్నారు. ఇక వెన్నుపోటు అనే పదం, వైసీపీకి పేటెంట్‌గా చెప్పుకోవచ్చని, ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని తరిమివేయడాన్ని వెన్నుపోటు కాక ఇంకేమి అంటారని కూటమి నేతలు ప్రశ్నించారు. 2029 ఎన్నికల్లో కూడా మధుసూదన్‌కు ఓటమి తప్పదని,ఆ పార్టీ దుకాణం కూడా మూతపడటం ఖాయమని నేతలు విమర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు,పూరిమిట్ల గురునాథం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, జనిగర్ల నాగరాజు,మాదాల లక్ష్మీనరసింహం,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, జనసేన నాయకులు కళ్యాణ్,నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి,ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీను,పట్టణ నాయకులు కండ్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను,నార్నె రోశయ్య,రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్‌రూబీ,ఏపీఈడబ్ల్యూఐడికార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు,రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం,పార్టీ నాయకులు ముచ్చుశ్రీను, మోదడుగు వెంకటేశ్వర్లు, షేక్ మున్నా,అల్లం వెంకటేశ్వర్లు,పొడపాటి మహేష్,కల్లూరి శైలజ,ముచ్చు లక్ష్మీరాజ్యం, షేక్ రఫీ,రాయపాటి శ్రీను, రెబ్బవరపు మాల్యాద్రి, వడ్డేళ్ల రవిచంద్ర,కూనంనరేంద్ర,నాదెండ్ల వెంకట రమణయ్య,మహిళా నేతలు అశ్విని,అల్లంసుమతి,మన్నం శైలజ,గ్రామ,వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.









## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యం



- ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత
- మండల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి పూనూరు భాస్కర్ రెడ్డి

**జలదంకి శిఖర జనసాక్షి:**కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతుందని జలదంకి మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి పూనూరు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త పొట్లూరు సుశీల కుటుంబానికి ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల అన్నవరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త పొట్లూరు సుశీలమ్మ కావలి నుండి తన స్వగ్రామమైన అన్నవరానికి ఆటోలో వస్తుండగా బుడుంగుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.ఆమెకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండడంతో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనలతో ఆమె కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందించినట్లు తెలిపారు.కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన విజనరీతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని అన్నారు.యువనేత లోకేష్ బాబు చొరవతో రాష్ట్రంలో పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో భూత్ ఇన్‌చార్జిలు వేమిరెడ్డి మాలకొండ రెడ్డి,ముత్సాల మధుసూదన్ రెడ్డి,ఐటీడీపీ యువ నాయకుడు నరేష్,అన్నవరం టీడీపీ యువనేతలు పూనూరు మహేంద్ర రెడ్డి, పల్లపు మాల్యాద్రి పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు-ప్రతాప్ కుమార్‌రెడ్డి





**కావలి శిఖర జనసాక్షి:**వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్‌గా చంద్రబాబు పేరు తెచ్చుకున్నాడని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని రెండేళ్లు పూర్తయినా సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశాడని వైసీపీ కావలి నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం"చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో సుమారు 500 బైకులతో పాటు దాదాపు 2,000మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించారు.ఈ సందర్భంగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని ఆరోపించారు. నేడు ప్రజలు తాము చంద్రబాబుకు ఓటు వేసి మోసపోయామని బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇంట్లో ఎందరు పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం అంటూ కొందరికే ఇచ్చారన్నారు.ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం అంటూ తొలిసారి కొందరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు.అన్నదాత సుఖీభవ కింద కొందరికే నగదు జమ చేశారని ఆరోపించారు.ఇంటికో ఉద్యోగం అని చెప్పి దగా చేశారు అన్నారు మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తామని కొన్ని బస్సులకు మాత్రమే పరిమితం చేశారన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇస్తానని చెప్పి మహిళలను మోసం చేశాడని,గత ప్రభుత్వంలో అమలు చేసిన ఫీజు రీయంబర్స్మెంట్ ను ఊసే లేకుండా చేశాడని దుయ్యబట్టారు. రాజకీయ కక్ష సాధింపులో లక్షలాదిమంది పింఛన్లను తొలగించాడని అన్నారు. ఇక కొత్త పింఛన్లు ఊసే లేదన్నారు.వాలంటీర్లకు నెలకు రూ 10 వేలు ఇస్తానని చెప్పి వారిని అడ్రస్ లేకుండా చేశాడని విమర్శించారు.డీఎస్సీలో జరిగిన అవకతవకలపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని, రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి తప్పక తగులుతుందని చెప్పారు. పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకుల అవినీతి,అక్రమాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని, ప్రజా సమస్యలపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు,పందిటి కామరాజు,చెన్ను ప్రసాద్ రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, కలికి ప్రభాకర్ రెడ్డి, పరుసు మాల్యాద్రి,ఇతర నాయకులతో పాటు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1 BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail:yaramala786@gmail.com